ప్రజాశక్తి

ఆదివారం 12 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఓటరు సహాయక కేంద్రాలు ఏర్పాటు : కలెక్టర్



ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న జిల్లావ్యాప్తంగా పోలింగ్ జరుగుతున్న సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు హాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు సిటీ, రూరల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. తొలుత నగరంలోని డికెడబ్ల్యు కళాశాలలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. మాగుంట లే అవుట్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్, మూలాపేటలోని వేద సంస్క త పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మౌలికవసతులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎక్కడివారక్కడే గప్ చుప్..!

- ◆ముగిసిన ఎన్నికల ప్రచారం
- ◆ఇండియా బ్లాక్, వైసిపి, టిడిపి భారీ ర్యాలీలు
- ◆ఇతర ప్రాంతాల నుంచి పోటెత్తిన ఓటర్లు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి తెరపడింది. గత నెల 18 నుంచి హోరా హోరీగా సాగిన ప్రచారం శనివారం సాయత్రం 6 గంటలకు ముగిసింది. ఎక్కడ ప్రచారం అక్కడే నిలిపేశారు. 144 సెక్షన్ అవల్లోకి వచ్చింది. మద్యం షాపులు బార్లు మూసేశారు. పోలీసులు బందోభస్తు భారీగా పెంచారు. ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీలో ఈవిఎం తరలించే కేంద్రాలు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ అక్కడే కావడంతో పోలీసులు నిఘా పెంచారు. ప్రచారానికి చివరి రోజు కావడంతో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ భారీ రోడ్ షో నిర్వహించింది. టిడిపి, వైసిపి నేతలు నగరంలోనూ, వివిధ నియోజకవర్గాల కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. సాయంత్రానికి ఎక్కడ వారు అక్కడే గప్‌చుఫ్ అయ్యారు. హైదరాబాద్, బెంగూళూరు, చెన్నయ్‌లతోపాటు విదేశాల నుంచి పెద్ద ఎత్తున సొంత ఊర్లకు ఓటర్లు పోతున్నట్లు సమాచారం.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార ఘట్టం ముగిసింది. శనివారం సాయంత్రం 6 గంటలకు రాజకీ యపార్టీలు, అభ్యర్థులు ముగించారు. ఇప్పుడు తెరచాటు రాజకీయాలకు తెరలేపారు. జిల్లాలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఇది అమల్లో ఉండనుంది. ఎక్కడా నలుగురుకి మంచి ఎవరూ గుమి



నెల్లూరు నగరంలో ఇండియా బ్లాక్ అభ్యర్థులు కె. రాజు, మూలం రమేష్ రోడ్‌షో

కూడవద్దని అధికారులు హెచ్చరించారు. ప్రచారం చివరి రోజు భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ▶ 2లో

ఓటు హక్కును వినియోగించుకోండి

- ❍పోలింగ్‌కు సర్వం సిద్ధం
- ❍కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు
- ❍20 వేల మందితో నిర్వహణ
- ❍కలెక్టర్ హరినారాయణన్



మీడియాతో మాట్లాడుతోన్న కలెక్టర్ హరినారాయణన్, ఎస్పి ఆరీఫ్ హాఫీజ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజా స్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని 13న జరిగే పోలింగ్‌లో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పి ఆరీఫ్ హాఫీజ్‌త కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ▶ 2లో

రాజ్యాంగానికి బిజెపి తూట్లు


సిపిఎం అభ్యర్థి మూలం రమేష్



ప్రచారంలో మాట్లాడుతున్న మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

స్వాతంత్ర్య పోరాటంలో కులం, మతం అన్న తేడా లేకుండా ప్రజలందరూ కలిసి పోరాటం చేసి సాధించుకున్నామని, లౌకిక రాజ్యాంగాన్ని రూపొందించుకుంటే.. నేడు కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం ఆ రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ఆలోచన చేస్తుందని ఇండియా బ్లాక్ నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ అన్నారు. శనివారం ఆయన నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని జనార్ధన్‌రెడ్డి కాలనీ ప్రాంతంలో ఎన్నికల ▶ 2లో





ఎక్కడివారక్కడే గప్ చుప్..!

మొదటి పేజీ తరువాయి

ఇండియా బ్లాక్ అభ్యర్థులు, కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి కె.రాజు, సిపిఎం నెల్లూరు సిటీ అభ్యర్థి మూలం రమేష్‌లు నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. స్థానిక ఎబిఎం కాంపౌండ్ నుంచి సుందరయ్య బొమ్మ, గాంధీబొమ్మ మీదుగా విఆర్‌సి వరకు సాగింది. సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. దారిపొడవునా ఇండియా బ్లాక్ జెండాలతో నిండిపోయింది. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి పి. నారాయణలు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విఆర్‌సి సెంటర్ నుండి ట్రంకురోడ్డు మీదుగా నగరమంతా ర్యాలీ నిర్వహించారు. వైసిపి ఎంపి అభ్యర్థి వి. విజయసాయిరెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నగరమంతా కలియతిరిగారు. కోవూరు పట్టణంలో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిలు రోడ్‌షో నిర్వహించారు. సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తిరుపతి ఎంపి వరప్రసాద్‌లు పొదలకూరులో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, కందుకూరుతో పాటు జిల్లా వ్యాపితంగా భారీ ప్రచారం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల తరువాత ప్రచారం ముగించారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన నేతలు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లిపోయారు.



నీటిశుద్ధి యంత్రం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో రూ. 50 లక్షల విలువైన వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పరికరాన్ని నూతనంగా శనివారం ఆవిష్కరించినట్లు యాజమాన్యం తెలిపింది. గ్రీన్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్, బెంగళూర్ సంస్థ ఇన్స్టలేషన్ చేసిందన్నారు. ప్రకృతి పరిరక్షణ కార్యక్రమంలో ప్రకాశం యాజమాన్యం కషి భేష్‌గా ఉందని, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ ప్రకాష్ ప్రశంసించారు. క్యాంపస్‌లో ఎటు చూసినా సోలార్, విండ్ పవర్, హాస్టల్లో వినియోగించిన నీటిని



నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న కంచర్ల రామయ్య

పరిశుద్ధం చేసే ప్లాంట్ ఇలా పరిరక్షణకు యాజమాన్యం పెట్టు బడులు వారి కషికి తార్కాణమన్నారు. ఈ కార్యక్ర మానికి ఆహ్వానించిన కళాశాల యాజమాన్యానికి కతజ్ఞతలు తెలిపారు.ప్రతి నీటి బొట్టు ప్రగతికి మెట్టు అనే నినాదంతో ఈ పరికారాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య చెప్పారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ శుద్ధి చేసిన మురుగు నీటిని ప్రాంగణంలో ఉన్న లాన్ కు, మొక్కలకు మరియు పంట పొలానికి ఉపయోగిస్తామన్నారు. కళాశాల ఎకడమిక్ ఇన్చార్జి యస్.యన్ మీరావలి, యం.బి.ఎ హెచ్.ఓ.డి డాక్టరు పావని, సివిల్ హెచ్.ఓ.డి డాక్టరు రాఘవ శర్మ, డాక్టర్ సురియా మీరా షరీఫ్, ఎలక్ట్రీషియన్ బాబు రావు, అంక బాబు, సదానంద ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో మే 13వ తేదీ ఉదయం 7నుంచి 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఇందుకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాలు, వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు మండలాలు కలిపి మొత్తం 20, 61,822 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 10,08,792, మహిళలు 10,52,819 మంది, థర్డ్ జండర్ 211 మందిగా నమోదై ఉన్నారన్నారు. పోలింగ్ విధులకు 2327 మంది పిఒలు, 2327 మంది ఎపిఒలు, ఇతర పోలింగ్ అది . కారులు 9308, సెక్టారు అధికారులు 301, మైక్రో అబ్జర్వర్లు 424 మంది మొత్తం 14687 మంది, రిజర్వులో 2823మంది కేటాయించినట్లు చెప్పారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎన్నికల విధుల్లో సుమారు 20వేల మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. పోలింగ్ విధులకు సిబ్బందిని తీసుకెళ్లేందుకు 638 వాహనాలను వినియోగిస్తు న్నామని, సెక్టోరల్ అధికారుల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిర్దేశించిన రూట్‌మ్యాప్ మేరకే ఈ వాహనాలు రాకపోకలు సాగిస్తాయని కలెక్టరు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 1624 మంది 85 సంవత్సరాలు పైబడిన, వికలాంగులు ఇంటి వద్ద ఓటు వినియోగించుకున్నారని, ఎన్నికల విధుల్లోని 24047 మంది పోస్టల్ బ్యాలెటు ఓటు వినియోగించుకోగా, 255మంది ఎసెన్షియల్ సర్వీసు ఉద్యోగులు ఓటు వినియోగించుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా 98.1శాతం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామన్నారు. 75శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటుచేశామని, 450 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత ఓటింగ్‌కు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరిం చారు. లౌడ్‌స్పీకర్లు, వాహనాలతో ప్రచా రాలు చేయకూడ దన్నారు. జిల్లాలోని అన్ని హోటళ్లు, కల్యాణ మండపాలను తనిఖీలు చేపడతామన్నారు, జిల్లాలో ఓటరు కాని బయట ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రతిఒక్కరూ జిల్లాను విడిచి వెళ్లాలని, ఈ మేరకు రాజకీయ పార్టీల అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు. మద్యం విక్రయించరాదని, బార్లు, రిటైల్ దుకాణాలు మూసినట్లు చెప్పారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా జనం ఉండకూడదన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన బల్క్ ఎస్ఎంఎస్‌లు నిషేధమన్నారు. మీడియాలో ఎటువంటి ప్రకటనలకు అనుమతులు లేవని, ప్రింట్ మీడియాలో మాత్రం ఎంసిఎంసి అను మతులు పొందిన ప్రకటనలు ఇవ్వవచ్చు న్నారు. 2019 ఎన్నికల్లో జిల్లాలో 79శాతం ఓటింగ్ నమోదైయిందని, ఈసారి 85శాతం ఓటింగ్ నమోదయ్యేలా ఓటరు చైతన్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టామన్నారు.

ప్రచార వాహనాల్లోని ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా ఓటరు అవగాహన సందేశాలు, మూడుకంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లు ఉన్న చోట ఓటరు అసిస్టెంట్ బూత్‌ల ఏర్పాటు, జిల్లాలో మహిళల కోసం ప్రత్యేకంగా 8 పింక్ పోలింగ్ కేంద్రాలు, 2 యూత్ మోడల్ కేంద్రాలు, 2 వికలాంగ ఉద్యోగులతో నడిచే పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి ఓటింగ్ శాతం పెరిగేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవ చ్చునన్నారు. జిల్లా వ్యాపితంగా రూ.5.53 కోట్లు తనిఖీల్లో సీజ్ చేశామని ఎస్‌పి అరీఫ్ హఫీజ్ తెలిపారు.

రాజ్యాంగానికి బిజెపి తూట్లు

మొదటి పేజీ తరువాయి

ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రధాన కూడళ్ల వద్ద సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌కు హారతలు పట్టి, గుమ్మడికాయలు దిష్టి తీశారు. ఈ సందర్భంగా ఆయన ఆప్రాంత ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గతంలో సిపిఎం కౌన్సిలర్‌గా పోటీ చేసిన సమయంలో ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆదరించారన్నారు. అత్యంత మెజార్టీతో కౌన్సిలర్‌గా గెలిపించారని గుర్తు చేశారు. కౌన్సిలర్‌గా గెలుపొందిన అనంతరం ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో కృషి చేశా మన్నారు. వరదలు సంభవించిన సమయంలో వెంకటేశ్వరపురం ప్రాంతానికి జనార్ధన్‌రెడ్డి కాలనీకి రవాణా పూర్తిగా స్తంభించిపోయి సంబంధాలు తెగిపోతే కౌన్సిల్‌లో తీర్మానం చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు. అంతే కాకుండా ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి తాను అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలు చేశామన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు వైద్యసేవలందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆసుపత్రి ఏర్పాటు చేశామన్నారు. ప్రజాసమస్యలను గుర్తించి, ప్రజల కోరిక మేరకు మాత్రమే అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కాలనీ ఏర్పాటు చేసే సమయంలో సిపిఎం నిరంతరం వెన్నంటి పనిచేసిందన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆలోచన చేసి పనిచేసే నాయకుడిని ఆదరించి ఓట్లు వేసి గెలిపించి చట్టసభలకు పంపించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పలు సంస్కరణల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతుందన్నారు . వాస్తవానికి సంస్కరణలు అంటే ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలే తప్ప ప్రజలపై ఆర్థిక భారాలు మోపే విధంగా ఉండరాదన్నారు.మైనార్టీలపై దేశ వ్యాప్తంగా దాడులు పెరిగిపోతున్నాయని, ఉత్తర ప్రదేశ్‌లో గోరక్షణ పేరుతో జరిగిన దాడులు ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. దేశ స్వాతంత్రం కోసం కులమతాలకు అతీతంగా అందరం కలిసి పోరాటం చేసి సాధించుకున్నామన్నారు.

సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులే అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సుత్తికొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ప్రజా కలెక్టర్‌గా గుర్తింపు పొందిన కె.రాజు పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయన ఎన్నికల గుర్తు హస్తం పై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టరు ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వినోదినిలు మాట్లాడుతూ సిటి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచుతులన్నారు. విద్యార్థి దశ నుంచి పేద ప్రజల అభ్యున్నతికోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన వ్యక్తి అన్నారు. ప్రజాసమస్యలకు పరిష్కారం లభించాలన్నా ఇటువంటి నాయకులకు ప్రజలు అవకాశం కల్పించాలన్నారు.

ప్రజలందరూ ఆలోచన చేసి నగర నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ కలెక్టర్ కె.రాజు ఎన్నికల గుర్తు హస్తం పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు మూలం ప్రసాద్, ఆ ప్రాంత సిపిఎం శాఖ కార్యదర్శి జాఫర్, నక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

గుడ్లూరులో శుక్రవారం రాత్రి వైసిపికి చెందిన పలుకుటుంబాలు టిడిపిలో చేరాయి. షేక్ ఖాసిం సాహెబ్, సుధీర్ డాక్టర్, జవాంగుల వీరాస్వామి, శానం రాము, షేక్ మస్తాన్, పఠాన్ కాలేషా, షేక్ జిలాని ఇంకా పలు కుటుంబాల వారు... మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు సందీప్ సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు అన్నంగి చలపతి, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, మాజీ సర్పంచ్ పారా జనార్ధన్, ఏఎంసీ మాజీ చైర్మన్ చెరుకూరి సూర్యనారాయణ, టిడిపి నాయకులు సింగమనేని పద్మ, పారా విష్ణు, షేక్ మహబూబ్ బాషా, మాబాష, జావిద్, పఠాన్ కాలేషా ఉన్నారు.

రూ.1.38 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నవాబ్ పేట పరిధిలో రు. 1,38,500/- నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్‌పి కె.ఆరీఫ్ హాఫీజ్ అన్నారు.శనివారం ఆయన వివరాలు వెల్లడించాచరు. జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. పేకాట స్థా వరంపై దాడులు చేసి బాలాజీ నగర్ పరిధిలో ఇద్దరిని అదుపులోకి తీసుకొని నగదు రు.16500/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



న్రపచారం చేస్తున్న దృశ్యం

'బుర్రా' తనయుడి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం

ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొన సాగాలంటే తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రావాలని కందుకూరు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కుమారుడు బుర్ర వెంకట సాయి చెప్పారు. శనివారం మండలంలోని యర్రారెడ్డిపాలెం, ఉట్లవారిపాలెం గ్రామలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ డబ్బుగొట్టు మల్లికార్జున, సచివాలయం కన్వీనర్లు డబ్బుగొట్టు రాధ,వెన్నపూస మాలకొండయ్య కనకం వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ వెన్నపూస చెంచీరెడ్డి,మాజీ సొసైట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరెడ్డి సొసైట్ ప్రెసిడెంట్ కనకం శ్రీను,స్కూల్ చైర్మన్ గోగుల మాధవ,వైసిపి నాయుకులు డబ్బుగొట్టు మాధవ వెన్నపూస కొండారెడ్డి,బక్కమంతుల ఓంకారం, సుబ్బా రాయుడు పుల్లయ్య,రేవూరి మాలకొండయ్య ఉన్నారు.

రాజన్న ఆశయాలు కాపాడుతాం

ప్రజాశక్తి-కోవూరు

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగింపు రోజున కొడవలూరు మండలం నార్తురాజుపాళెం వీధులు కాంగ్రెస్ ముువ్వెన్నల జెండాలతో కళకళలాడాయి. కాంగ్రెస్ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి కొప్పుల రాజులకు వేలాది మంది ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజుపాళెం సెంటర్లో ప్రజలను ఉద్దేశించి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ హయాంలో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాలు సమసిపోవాలంటే రాహుల్ గాంధీ ప్రధానిమంత్రి కావాలన్నారు. దేశంలో అన్ని మతాలకు, కులాలకు సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ళ వైసీపీ పాలన మొత్తం విఫలం అయిందన్నారు. కీర్తిశేషులు మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కొప్పుల రాజు

ఆశయాలకు సిఎం జగన్ మోహన్ రెడ్డి తూట్లు పొడిచారని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటివి అమలు కావట్లేదన్నారు. రాజన్న ఆశయాలను కాపాడే బిడ్డ వైఎస్ షర్మిలమ్మని, ఆమె ముఖ్యమంత్రి అయిన రోజున ఆంధ్రప్రదేశ్ నూతన ఊపిరి పోసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఇటు వైసీపీ, అటు టీడీపీ రెండూ బీజేపీ తొత్తులని, ఈ రెండు పార్టీలకు వేసే ఓటు బీజేపీ ఖాతాలోకే వెళ్తుందన్నారు. కోవూరులో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అభివృద్ధిని విస్మరించారని, టీడీపీ తరపున పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ధనంతో ఏమైనా చేయొచ్చనే ధీమాతో ఉన్నారని, డబ్బు, మద్యం పంచకుండా రాజకీయం చేసే స్థితిలో వారు లేరని, నీతినిజాయతీతో ముందుకు సాగుతున్న తనకు ఓట్లు వేస్తే ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతర కషి చేస్తానన్నారు. గతంలో నెల్లూరు కలెక్టర్ గా పనిచేసిన కొప్పుల రాజు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాత్రి బడులు పెట్టి అక్షరాస్యతా ఉద్యమానికి, సారా వ్యతిరేక ఉద్యమాలకు తోడ్పాటుగా నిలిచారని, వారిని కూడా ఆశీర్వదించాలని కోరారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని, అందుకు ప్రత్యక్ష నిదర్శనం నెల్లూరులో అగ్రవర్ణాల మధ్య దళితుడైన తనకు పోటీ చేసే అవకాశం కల్పించడం అని అన్నారు. గతంలో ఇక్కడి సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌గా ఎంతగా కృషి చేశానో, తనను గెలిపిస్తే అంతకు రెట్టింపు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోనె దయాకర్, తుళ్లూరు గోపాలయ్య, మల్లికార్జున, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న నెల్లూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నగరంలో రామ్మూర్తి నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి వెన్నుపోటు దారుడు, వీరికి నేతత్వం వహిస్తున్న ప్రత్యర్థి కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రదర్శిస్తున్న కుటిల రాజకీయాలు ప్రజలు తిప్పి కొడతా రన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే సహకరి స్తున్నా రన్నారు. కుట్ర రాజకీయాల్లో భాగంగా హైదరాబాద్, విజయవాడ, కడప నుంచి సుమారు 1400 మంది సంఘ విద్రోహ శక్తులు, దొంగతనం, హత్యలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని తెచ్చి నారాయణ తన మెడికల్ కాలేజీ హాస్టల్ లో వారిని ఉంచారన్నారు. 13న జరగబోయే ఎన్నికల్లో గందరగోళం సృష్టించి శాంతి భద్రతల సమస్యలు సృష్టి ంచి లాభపడాలని నారా యణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చూస్తున్నా రన్నారు. సహజం గానే రౌడీ లక్షణాలు కల్గిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డికి రూప్ కుమార్ తోడై అత్యంత ధనవం తులైన నారాయణ, వేమిరెడ్డి సహకారంతో నెల్లూరును నాశనం చేయాలని ప్రయత్నిస్తు న్నారన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం బయట వ్యక్తులు ఎన్నికల జరిగే సమయ ంలో ఆ ప్రాంతాల్లో ఉండకూడదు. ఈ విషయం ఉన్నతాధికారుల ందరికీ తెలుసని, ఎందుకు ప్రేక్షకపాత్ర వహిస్తున్నా రన్నారు. ఇంటెలిజెన్స్ వర్గాలు వీరికి సమా చారం ఇవ్వలేదా అని ప్రశ్నించారు. ఈ 1400 మంది రేపు 13వ తేదీన నెల్లూరులో ఏమి చేయబోతున్నారని ప్రశ్నించారు. నెల్లూరు ప్రజల ప్రాణాలకు ముప్పుతేబో తున్నారా అని ప్రశ్నించారు. దీనికి పూర్తి బాధ్యత కలెక్టర్, ఎస్పి, మున్సిపల్ కమిషనర్ వహించాల న్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారం సమయం ముగి సిన వెంటనే సాయంత్రం 6 గంటలకు పూర్తి ఆధారాలతో పిర్యాదు చేయనున్నామన్నారు. పోలీస్ అధికారులు అప్రమత్తం కావాలని కోరారు. చర్యలు తీసుకోకుంటే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎమ్మె ల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అన్ని వర్గాల నుంచి వైఎస్ఆర్ సిపి మద్దతు లభిస్తుందని, తప్పకుండా ఈ ఎన్నికల్లో గెలుస్తున్నామని చెప్పారు..టిడిపి కుట్రల నుంచి నెల్లూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు..జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల నుంచి 1400 మందిని దింపి వారికి తన మెడికల్ కాలేజీ హాస్టల్స్ లో షెల్టర్ ఇచ్చి, మిగిలిన వారికి అపార్ట్మెంట్ లో షెల్టర్ ఇచ్చారన్నారు. వారంతా దొంగ ఓట్లు వేయడానికి ప్రయ త్నాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వారికి ఇబ్బంది కరమైన పరిస్థితులు తలెత్తినపుడు గొడవల చేయాలని ప్రయత్నిస్తు న్నారని తెలిపారు. ఎలక్షన్ జరిగే సమయాల్లో ఆది, సోమవారాల్లో బయట నుంచి వచ్చిన వ్యక్తులు ఉంటే ఊరుకోమని, తనిఖీ చేసి మరీ ప్రతిఘటిస్తామన్నారు.

అరాచక పాలనను అంతమొందించాలి

-భారీ ర్యాలీలో పొంగూరు, విపిఆర్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలు తీసుకోవాలని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు. సార్వత్రిక ఎన్నికల చివరి కావడంతో నెల్లూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా..ఎన్నికల సమరానికి సై అంటూ... నారాయణ, వీపీఆర్‌లు విల్లు ఎక్కిపెట్టి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో...నారాయణతోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూప్ కుమార్ యాదవ్.. నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు డాక్టర్ సింధూర పొంగూరు, డాక్టర్ చరణిలు పాల్గొన్నారు. ర్యాలీ నగరంలోని విఆర్‌సి సెంటర్ నుంచి గాంధీబొమ్మ, ట్రంక్ రోడ్డు, ములుమూడి బస్టాండ్, చిన్నబజారు, పెద్ద బజారు, మూలాపేట సెంటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఒక నాయకుడు ఓ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే... సంపూర్ణ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 2014లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవకపోయినా... నేను పుట్టిన నెల్లూరును అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. దాని ఫలితమే... నేటి అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ , తాగునీటి పథకం,ఎండ్ టూ ఎండ్ రోడ్లు గానీ... ఇలా



చెప్పుకుంటే అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నెల్లూరు ప్రజల సంక్షేమం కోసం చేపట్టానన్నారు. ప్రస్తుతం తాను ప్రత్యక్షంగా పోటీ చేస్తున్నానన్నారు. తనపై బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. నెల్లూరును సమగ్రాభివృద్ధి చేయడమే ధ్యేయమని మాటిచ్చారు. జరగనున్న ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యేగా నన్ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తద్వారా కేంద్రం నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్రం నుంచి నేను నిధులు తీసుకొచ్చి... నెల్లూరు అభివృద్ధి చేస్తామని నెల్లూరు ప్రజలకు మాటిస్తు న్నట్లు తెలియజేశారు.అనంతరం టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగిరి. సత్యం తృతీయ వర్ధంతి సందర్భంగా శనివారం కావలి పట్టణ శివారు ప్రాంతమైన శివరామ సుబ్బయ్య కాలనీలో నిరుపేద గిరిజనులకు భోజనం ప్యాకెట్స్ అందజేశారు.హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచికి మారుపేరు సత్యం కరోనా సమయంలో ఆయన చేసిన సేవలు మరువరానివన్నారు. కార్యక్రమంలో అభిషేక్, సయ్యద్. నౌషాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాశక్తి-కావలి

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆర్టికల్ 326 ప్రకారం తమ ఓటు హక్కును తమ బాధ్యత గా వినియోగిం చుకొని ప్రజాస్వామ్య దేశంలో ఎన్ని కలు చాలా కీలకం కావున, బాగ స్వాములు కావాలని సామాజిక కార్యకర్త డిస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇసకల సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేగాక అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు సుస్థిర పాలనకు నాంది పలుకుతాయని స్వేచ్ఛ గా, నిర్భయంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవా లన్నారు.



ప్రచారంలో కావలి టిడిపి అభ్యర్థి కావ్యకృష్ణారెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం పార్టీకి ఓటేస్తే ధైర్యంగా, ప్రశాంతంగా ఐదేళ్లు ఉండవచ్చని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలోని 4, 5, 6, 17 వార్డుల్లో ఆయన టీడీపీ, జనసేన నాయకులతో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. పసుపు దండుతో కావలి పాతూరు దద్దరిల్లింది. ఉప్పొంగిన జనసంద్రంతో పాతూరు దద్దరిల్లింది. మహి ళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అందరినిపలకరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడారు.



ప్రచారానికి వెళుతున్న దృశ్యం

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 135వ బూత్ కన్వీనర్ నాటకరాణి వెంకట్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ ఎన్‌డిఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరులో జరుగు ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మన్నేపల్లి రమేష్, మన్నేపల్లి రాజేష్ పూల యశ్వంత్, మన్నేపల్లిశంకర్ ,మన్నేపల్లి బాబు,మన్నేపల్లి ఉమాశంకర్ తదితర పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
ఆదివారం 12 మే 2024

కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి రోడ్‌షో

ప్రజాశక్తి-సంగం

కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బస్టాండ్ సెంటర్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ తమకు ఓటువేయాలని ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే గత కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అని అన్నారు. ఎన్నికల్లో తనను ఎంఎల్ఏగా, ఎంపిగా కె రాజును గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొల్లూరు ప్రసాద్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.




ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఎంఆర్‌పిఎస్ ప్రచారం


ప్రజాశక్తి-జలదంకి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని జలదంకి టౌన్ అరుంధతీయవాడలో ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌ఛార్జి చెరుకూరి వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ కోఆర్డీనేటర్ పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగలు పాల్గొని మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ఎంఆర్‌పిఎస్ నేతలు జలదంకి మండలంలో ప్రతి మాదిగ పల్లెలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలిపించుకునే భాధ్యత మనదని ఎస్‌సి వర్గీకరణ సాధించే దిశగా ప్రతి మాదిగ పల్లెల్లో గడపగడపకు ప్రచారం చేస్తూ ఎస్‌సి వర్గీకరణ కోరుకునే ప్రతి మాదిగ బిడ్డ ఆలోచించి సైకిల్ గుర్తుపై మాదిగల ఐక్యత చాటాలని తెలియజేశారు. లేదంటే వర్గీకరణకు వ్యతిరేకమైన జగన్‌మోహన్ రెడ్డికి ఓటు వేస్తే మనల్ని మనమే అన్యాయం చేసుకున్న వారిమి అవుతామన్నారు. ఇప్పటికైనా స్పందించని మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుని ఒక్క సారి అందుకుని ఓటుని వినియోగించుకుని ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటాలని పిలుపునిచ్చారు. టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే మాదిగల గెలుపుగా భావించి ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి వింజమూరు మండల ఇన్‌ఛార్జి గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, ఎంఆర్‌పిఎస్ నాయకులు గంగపట్ల నాగరాజు మాదిగ, గంగపట్ల రవీంద్ర మాదిగ, గంగపట్ల సురేష్ మాదిగ, జి మురళి మాదిగ, దుద్దుకూరి నాగరాజు మాదిగ, జి హేమంత్ మాదిగ, పి.బాలు మాదిగ, గ్రామంలో మాదిగ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలకు తెర.. ప్రలోభాలకు రెడీ..!

- సర్వేపల్లి నియోజకవర్గంలో ఇదీ సంగతి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి సర్వే పల్లి నియోజకవర్గంలో మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా విజయం కోసం హోరెత్తిన మైక్‌ల ప్రచార పర్వానికి శనివారం సాయంత్రంతో తెరపడింది. ఫలితంగా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది. గత నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన 5వ తేదీ వ రకు కొన సాగింది. అనంతరం నామినేషన్ల పత్రాల పరిశీ లన, ఉపసంహరణ గడువు ముగిసింది. ఎన్నికల బరిలో నిలిచే వారి సంఖ్య తేలింది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా వైసీపీ అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డి, టీడీపీ (కూటమి) అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మరోవై పు బిఎస్పీ, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు చేపట్టిన ప్రచారాల హోరు ప్రజలను ఒకింత అసౌకర్యం కలిగిం చిందని చెప్పొచ్చు. ప్రచార పర్వం ముగియడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల అనుచరులు ఓటర్ల ప్రలోభాలకు తెరలేపారు. ప్రలోభాల పర్వం ఈ నెల 13వ తేదీ వరకు అంటే ఎన్నికల రోజు వరకు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే సర్వేపల్లి నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో టీడీపీ, వైసీపీల నుంచి ఓటర్ల కు తాయిలాలు అందినట్లు సమాచారం. ఓ రాజకీయ పార్టీ ఓటుకు రూ. 15 వందల వంతున, మరో ప్రధాన రాజకీయ పార్టీ ఒక్కో ఓటుకు రూ.2 వేలు వంతున పంపిణీ చేసినట్లు వినికిడి. పోలింగ్ కు ఇక కేవలం 48 గంటల సమయం మాత్రమే మిగిలి ఉండడంతో ఓటర్లను తమవైపు ఆకర్షించేందుకు టీడీపీ, వైసీపీలు అడ్డదారు లు తొక్కే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో పోలీస్ బలగాలతోపాటు ఎన్నికల అధికారులు నిఘాను రెట్టింపు చేస్తున్నారు. 144 సెక్షన్ నేపథ్యంలో గుంపులు కూడితే కఠిన చర్యలు తీసుకోవ డానికి రంగం సిద్ధం చేస్తున్నారు. శాంతిభద్రతలను ఉ ల్లంఘించి పరస్పర దాడులకు పాల్పడేవారిని ఏ మాత్రమూ ఉపేక్షించబోమని, అటువంటి వారిపై రౌడీషీట్లు తెరవడా నికి అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ఏదేమైనా ఎన్నికల ప్రచారానికి తెర పడడంతో ప్రధాన రాజకీయ పార్టీ (టీడీపీ, వైసీపీ)లు ప్రలోభాల కు తెరలేపాయి.

సర్వేపల్లిలో పోటా పోటీ..

ప్రజాశక్తి-వెంకటాచలం


సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి


కాకాణి గోవర్ధన్‌రెడ్డి

జిల్లాలోని మహానుభావుల్ని కూడా అసెంబ్లీకి పంపించిన నియోజవర్గం సర్వేపల్లి. మొదటి నుంచి కూడా హేమా హేమీల్లాంటి నాయకులే తలపడుతున్న నియోజకవర్గం సర్వేపల్లి.ఈ నియోజకవర్గ ప్రత్యేకత ఏమిటంటే ఇప్పటివరకు కూడా ఎవరిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించలేదు సర్వేపల్లి ప్రజలు ఈ సారి ఆ చరిత్ర తిరగరాయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సర్వేపల్లి వాసులకు.టిడిపి కూటమి తరపున సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోటీ చేయగా,వైసిపి నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఇద్దరు గెలుపు సాధించడం కోసం పోటీ పడుతున్నారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేపల్లి ఎవరికి జై కొడుతుంది అనేది తెలియాల్సి ఉంది. సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం, పొదలకూరు మనుబోలు, తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాలు ఉన్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నియోజవర్గం సర్వేపల్లి దేశంలో అతి పెద్దదైన కృష్ణ పట్నం పోర్టు, పవర్ ప్రాజెక్టులు,ఆక్వా సాగు వంటి అభివృద్ధి పరంగా ముందు వరుసలో ఉంటుంది. ఇక వ్యవసాయంతో పాటు ఆక్వా సాగుతో పాటు కూడా ఎక్కువ జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు ఒక ఉప ఎన్నికతో సహా 15 సార్లు ఎన్ని కలు జరగగా కాంగ్రెస్ 7 సార్లు, టిడిపి 4 సార్లు, వైసిపి 2 సార్లు, ఇండిపెండెంట్ 1 సారి గెలిచారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటివరకు కూడా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందే అవకాశం లేదు. ఇప్పుడు పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా, సర్వేపల్లి అసెంబ్లీ నియోజవర్గం నుంచి గెలిచారు. సర్వేపల్లి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇప్పుడు మూడోసారి కూడా వైకాపా నుంచి పోటీకి బరిలో ఉన్నారు. టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమిరెడ్డి చందమామ రెడ్డి నాలుగు సార్లు ఓడిపోగా ఇప్పుడు మరోసారి బరిలో ఉన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సానుభూతి, ప్రభుత్వ వ్యతిరేకత, కలిసి వస్తాయని ధీమా. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాత్రం 2014-19 లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఏదేమైనా నేతలు మాటల తూటాలతో సర్వేపల్లి లో రాజకీయంగా హీట్ రోజు రోజుకు పెరిగిపోతుంది. మొత్తానికి మూడోసారి ఎమ్మెల్యేగా ఎవరు గెలుస్తారు అనేది తెలియాలి.

ఇండియా బ్లాక్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం


చంద్ర రాజగోపాల్ ఆధ్వర్యంలో..


11వ డివిజన్‌లో మాదాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ..

ప్రజాశక్తి-నెల్లూరు

2024 ఎన్నికల్లో ప్రజా సంక్షేమం, సుపరిపాలన కోసం ప్రజా ఉద్యమ నాయకులను గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ పిలుపునిచ్చారు. 48వ డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్ మహాలక్ష్మమ్మ దేవస్థానం కూడలి నుంచి సిపిఎం ఇంటింటి ప్రచారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఎం అని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ, లక్షలకోట్ల రూపాయలు పారిశ్రామికవేత్తలకు రాయితీలను ఇస్తూ కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని విమర్శించారు. బిజెపితో అంట కాగుతున్న ఈ మూడు పార్టీలను ఇంటికి సాగనంపాలని, కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ, విసికే పార్టీలు బలపరిచిన నెల్లూరు సిటీ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ విద్యార్థి దశ నుండి ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ, ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొన్నారన్నారు. అలాంటి వ్యక్తిని అసెంబ్లీకి పంపితే ప్రజా సమస్యలపై నిరంతరం అసెంబ్లీ వేదికగా గళం వినిపిస్తారన్నారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంటు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె రాజును గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచారం కోటమిట్ట, జెండా వీధి, మెక్లీన్ రోడ్డు, పొర్లుకట్ట రోడ్డు, గుండాల సుబ్బారెడ్డి తోట, జయలలిత నగర్, యనమల వారి వీధి, ఈద్గామిట్ట, తూకుమాను మిట్ట, బ్రాహ్మణ వీధి, గుప్తా పార్కు సెంటర్, రాజేంద్రనగర్, మునుముడి బస్టాండ్ సెంటర్ల మీదుగా జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ రాజు, జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల గురునాథం, అల్లాడి గోపాల్, ఆలూరు తిరుపాల్, నెల్లూరు నగర కార్యదర్శివర్గ సభ్యులు పి చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు ఎ శ్రీనివాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 47,49,50 డివిజన్లలో ఆత్మకూరు నాగయ్య, బుచ్చి మండల కార్యదర్శి గండ వరపు శ్రీనివాసులు, పోతంశెట్టి శ్రీనివాసులు, శ్రీపతి వెంకయ్య, ఎస్.కె అబ్దుల్లా, గుడి రవీంద్ర, పాదర్తి మస్తానయ్య, శ్రీపతి నరసయ్య ఎస్.కె రసూల్ పాల్గొన్నారు. 39, 40, 42, 43, 44, 45, 46 డివిజన్లలోని ఇరుకళలమ్మ గుడి సెంటర్ నుంచి రాజా వీధి. అలంకార్ సెంటర్, వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి బొమ్మ సెంటర్,. డైకాస్ రోడ్, కోటమిట్ట, చిన్న బజార్ సెంటర్. ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నాయకులు బత్తల కృష్ణయ్య,కొండ ప్రసాద్. ఎస్.మాలకొండయ్య. ఎస్‌కె ఖలీల్, ఎ.మోహన్. నిప్పో బాషా గోపాల్,. ఖాదర్‌బాషా, నారాయణరెడ్డి, సిహెచ్ నరసింహులు, సిహెచ్ శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి. నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

'ఆత్మకూరు'లో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గత పది సంవత్సరాల నుండి ఆత్మకూరు నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్క పని కూడా పూర్తి కాలేదని సామాన్యులు చెబుతున్నారని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని నాయకులు పెద్దలతో కలిసి రవితేజ కళ్యాణమండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఎన్నికల ప్రచారంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించినట్లు తెలిపారు. ప్రచారం చాలా విస్తృతంగా జరిగిందన్నారు. ప్రచారంలో టిడిపిపై చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌పై బిజెపి, తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక కూడా ప్రజల వద్ద మంచి స్పందన లభించిందని తెలిపారు. తాము ప్రచారంలో ఎక్కువగా ఉపయోగించింది సూపర్ సిక్స్ పథకాలే అని తెలియజేశారు. అలాగే ఉమ్మడి కూటమి ప్రణాళిక ఎక్కువగా చెప్పామన్నారు. ప్రజల నుండి తాము అనుకున్న దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందని, ఇవాళ ఆత్మకూరు నియోజకవర్గంలో ఒక మంచి వాతావరణం ఏర్పడిందన్నారు. ఎక్కువగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, మధ్య తరగతి రైతాంగం తెలుగుదేశం పార్టీ ప్రచారంపై ఎక్కువ ప్రజలు ఆకర్షితులయ్యారన్నారు. ముఖ్యంగా యువత చాలా రోజులుగా బయట ప్రాంతాల్లో ఉద్యోగం చేసుకుంటున్న వాళ్లందరూ ఇవాళ స్వగ్రామానికి వచ్చారని, టిడిపిపై సానుభూతితో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో అవి అన్ని మనసులో పెట్టుకొని వాళ్లు టిడిపికి మద్దతు పలకాలని అన్నివర్గాల ప్రజలు యువత వాళ్లందరూ ఏ గ్రామాలకు వెళ్లినా ఇవాళ టిడిపికి ఓటు వేయాలని చంద్రబాబు ఇచ్చిన పిలుపుమేరకు యువత అంతా కట్టుబడి ఉన్నారని తెలిపారు. రేపటి తరం ముందుకు వచ్చి ఎన్నికల్లో ఎక్కువ భాగస్వాములు కావాలని, మహిళలు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారన్నారు. సూపర్‌సిక్స్‌లో మహాశక్తి పథకాలు అలాగే ఇటీవల విడుదల చేసిన భూమి ఆస్తులు హక్కులకు సంబంధించి చట్టం ఆ నల్ల చట్టాలను గురించి కూడా ప్రజలందరూ ఎక్కువగా తెలుసుకుంటున్నారని, ఆలోచిస్తున్నారని తెలిపారు. ఇవాళ రాజకీయ స్వార్థం కోసం తన అవసరాల కోసం ప్రభుత్వాన్ని, దాని ప్రతిష్టను మంటగలిపింది వైసిపి పరిపాలన అని అన్నారు. ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి అనే తాము పోటీలో ఉన్నామని, ఇద్దరికీ ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. ఎన్నికల్లో టిడిపికి మెజారిటీ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, తాళ్లూరు గిరినాయుడు, ఆనం రంగమయూర్ రెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, సురా భాస్కర్ రెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, కేత విజయభాస్కర్ రెడ్డి, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

విజన్‌తో 'ఆత్మకూరు' అభివృద్ధి : మేకపాటి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భవిష్యత్తు తరాల గురించి ఆలోచన చేసే నాయకుడు అని, విజన్ కలిగిన వ్యక్తి అని ఆయన ఆలోచనల మేరకు విద్య, వైద్యంపై వేలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టారని, దాని ఫలితాలు త్వరలో వెలుగులోకి వస్తాయని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ అన్నారు. పట్టణంలోని బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఇంటి వద్ద శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిఎం ఆకాంక్షల మేరకు ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నట్లు, అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటి పది స్థానాల్లో ఒకటిగా ఆత్మకూరును తీర్చిదిద్దనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో సమస్యలను గుర్తించినట్లు ఆ మేరకు పరిష్కరించి పనులు చేయిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర నివేదికల మేరకు జిడిపిలో 4వ స్థానంలో, వ్యవసాయంలో 2వ స్థానంలో, ఈస్‌ఆఫ్ డూయింగ్లో, విద్యాభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్నట్లు, హెల్త్‌కేర్ విషయంలో 5వ స్థానంలో ఉన్నట్లు కేంద్ర నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలు దానిని గుర్తించలేకపోవడం దారుణమన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులు కంటే మరిన్ని అభివృద్ధి పనులు తిరిగి త్వరలో ఏర్పడనున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కొనసాగుతాయన్నారు. మూడేళ్లలో హైలెవల్ కెనాల్ పనులు పూర్తి, ఏడాది వ్యవధిలో ఎంఎస్‌ఎంఇ పార్కులో 10 పరిశ్రమల ఏర్పాటు, ఓ బడా పరిశ్రమ ఏర్పాటుతో 2వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మండలాల్లో రైతులు, వ్యవసాయ ఆదాయం పెంచేలా క్రాప్ ప్లానింగ్ రూపొందించినట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణానికి 25యేళ్ల అనంతరం కావాల్సిన పనులను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించామన్నారు. జనాగ్రహ వారి సలహాలు, సహకారంతో టాప్‌టౌన్ల జాబితాలో ఆత్మకూరును చేర్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఆ జనగ్రహతో టయప్ అయినట్లు తెలిపారు. ఎడిఎఫ్ ద్వారా, ప్రభుత్వ నిధులను అందిపుచ్చుకొని పనులు చేయిస్తామన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్యం, వెల్ఫేర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై దృష్టి సారించి అభివృద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

పరచనున్నట్లు తెలిపారు. ప్రివెంటివ్ ఆఫ్ హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ పిహెచ్‌సిల స్థాయిలో నాడు-నేడు పథకంలోలాగా ఎడిఎఫ్ ద్వారా పరికరాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి చేసిన కామెంట్లకు స్పందిస్తూ ఆయన ఇన్చార్జిగా ఆత్మకూరుకు నాలుగేళ్ల వ్యవధిలో టిడిపి పాలనలో ఏమి చేశారని ప్రశ్నించారు. వాస్తవానికి హైలెవల్ కెనాల్ రూపకల్పనకు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయనకు డిపిఆర్‌లు అందజేసి నిర్మాణాలకు పచ్చజెండా ఊపేలా చేసిన విషయం ఆనం మరిచిపోయారా అని అన్నారు. సుమారు ఏడాది క్రితం ఆయనకు టిడిపి ఇన్‌ఛార్జిగా ప్రకటిస్తే తళుక్కుమని కనిపించి మాయమయ్యారని, కేవలం రెండు నెలల క్రితం విధిలేక ఆత్మకూరు వైపు వచ్చారని వ్యాఖ్యానించారు. ఇంగితం లేకుండా జిల్లా కలెక్టర్ అన్న మర్యాద అన్నది లేకుండా వాడూ, వీడూ అని సంభోదించడం, చేజర్ల జెడ్‌పిటిసిని వ్యక్తిగతంగా నల్లని వాడని విమర్శించడం, అనంతసాగరం మండలంలో ఓ సర్పంచ్‌ను అంతు చూస్తానని బెదిరించడం, కేవలం ఓడిపోతానన్న ఫ్రస్టేషన్లో ఆనం ఇలా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. తనకు వ్యాపారాలే లేవని రాజకీయం మాత్రమేనని చెప్పుకొనే ఆనం ప్రస్తుతం సంపాదించిన ఆస్తిపాస్తులు అన్ని రాజకీయాల్లో దోచుకున్నారా అని ప్రశ్నించారు. తమ కుటుంబానికి వ్యాపారాలు ఉన్నాయని, తమకు ఆ విధంగా ఆస్తులు సమకూరాయన్నారు. వ్యాపారాల గురించి అవగాహనలేక ఆయన తనను నేరస్తుడని అన్నారని బహిరంగ చర్చకు తాను సిద్ధమని తాను ఎలాంటి నేరాలకు పాల్పడలేదన్న విషయం రుజువుచేస్తానన్నారు. ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి చేసిన కామెంట్లకు స్పందిస్తూ ఆయన ఇన్‌ఛార్జిగా ఆత్మకూరుకు నాలుగేళ్ల వ్యవధిలో టిడిపి పాలనలో ఏమి చేశారని ప్రశ్నించారు. వాస్తవానికి హైలెవల్ కెనాల్ రూపకల్పనకు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయనకు డిపిఆర్‌లు అందజేసి నిర్మాణాలకు పచ్చజెండా ఊపేలా చేసిన విషయం ఆనం మరిచిపోయారా అని అన్నారు. కలెక్టర్ పరిశీలనలో అప్పట్లో కెనాల్ నిర్మాణంలో ఆనం చేసిన భూ కుంభకోణాలు కొన్ని వెలుగులోకి వచ్చాయన్నారు. సుమారు ఏడాది క్రితం ఆయనకు టిడిపి ఇన్‌ఛార్జిగా ప్రకటిస్తే తళుక్కుమని కనిపించి మాయమయ్యారని, కేవలం రెండు నెలల క్రితం విధిలేక ఆత్మకూరు వైపు వచ్చారని వ్యాఖ్యానించారు. ఐఎబి సమావేశంలో ఆత్మకూరుకు ఏ మాత్రం సాగునీరు కావాలో ఆ మేరకు మాట్లాడానని, సిఎం ద్వారా మరికొంత అదనంగా సాగునీటిని ఇచ్చేలా చేశానని, దాంతో రైతులు ఈ ఏడాది పంట పండించారన్నారు. వెంకటగిరి ఎంఎల్ఏగా ఉన్న ఆత్మకూరు గురించి మాట్లాడానని చెప్పడం అబద్ధమన్నారు. సోమశిల జలాశయం ఏప్రాన్ దెబ్బతినడం, దేవాలయంలో కొంత భాగం దెబ్బతిన్న విషయం తెలిసిందేనని, వాటి పున:నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడంతో పాటు ఆలయ నిర్మాణానికి తన సొంత నిధులు రూ.50లక్షలు ఇచ్చిన విషయం ఆనంకు తెలియదేమోనన్నారు. ఈ విషయాలపై చర్చకు తాను సిద్ధమని ఆయనకు పూర్తిస్థాయి అవగాహన లేకపోతే ఎక్స్‌పర్టర్లను వెంట తెచ్చుకొని బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. సమావేశంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, బొమ్మిరెడ్డి తారకనాథరెడ్డి, డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, డాక్టర్ శ్రావణ్ కుమార్, తదితరులున్నారు.

అభివృద్ధికి ఓటు వేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

కప్పరాళ్ల తిప్ప గ్రామం అభివృద్ధి చెందాలంటే వైసిపికి ఓటు వేయాలని సీనియర్ నాయకులు డేవిడ్‌పాల్ పేర్కొన్నారు. వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బోగోలు పంచాయితీ కప్పరాళ్లతిప్ప గ్రామంలో వైసిపి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సీనియర్ నాయకులు ఆకుల డేవిడ్ పాల్, సాల్మన్ రాజ్, సురేష్, ఉదయ్‌కుమార్, జోషి పాల్గొని వైసిపి మేనిఫెస్టోవ కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే బోగోలు మండలం అభివృద్ధి చెందుతుందని, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలని తిరిగి అమలవాలంటే వైసిపికి ఓటు వేయాలని తెలిపారు. కావలి ఎంఎల్ఏగా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజల్ని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజేష్, అనిల్, కప్పరాళ్లతిప్ప నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

కాకర్ల ప్రవీణ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ ఇంటింటా ఎన్నికల ప్రచారం వేగవంతం చేశారు. శనివారం మండలంలోని గంగిరెడ్డి పల్లి, మాసాయి పేట, గానుగపెంట పల్లి, వీరారెడ్డి పల్లి, వెంకటరావు పల్లి, దుంపలవారిపల్లి గ్రామాలలో మండల టిడిపి నాయకులతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిని గాలికి వదిలిన పాలకులు కావాలా.. గత రెండు సంవత్సరాలుగా సొంత నిధులతో నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న కాకర్ల సురేష్ కావాలా.. అనేది ప్రజలు నిర్ణయించుకొని ఓటు వేయాలని కోరారు. గతంలో ఏ అభివృద్ధి లేని ఉదయగిరిని చూశారని ఒక్కసారి కాకర్ల సురేష్‌కు అవకాశమిచ్చి చూడాలన్నారు. భావితరాల యువత భవితకు బంగారు బాటలు వేస్తారని ఉదయగిరి ప్రజలు తీసుకునే నిర్ణయం ఉదయగిరి అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. 13న సోమవారం జరిగే పోలింగ్ కేంద్రంలో ఒక్కసారి ఆలోచించి మెట్టప్రాంత సేవకులైన తన భర్త ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డికి వారి మంచి మనస్సున్న వ్యక్తులని సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మన్నేటి శ్రీలక్ష్మి, ఎలొసి రమణా రెడ్డి, వెంకట రెడ్డి, గానుగపెంట ఓబుల్ రెడ్డి, మన్నేటి స్నెల్ రెడ్డి, మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాకర్ల ప్రవీణ

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కొండాపురం : జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం శనివారం ఐదు గంటలకు ముగిసింది. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ప్రతిష్టమైన చర్యలు చేపట్టింది నెల రోజులుగా టిడిపి వైసిపి అభ్యర్థులు గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీలు రోడ్ షోలు గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాలు జోరుగా నిర్వహించారు. తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కెనాన్ సైతం లెక్కచేయకుండా ప్రజల భారీగా పాల్గొన్నారు. టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ కుమారుడు కాకర్ల మానస్ సాయిపేట పంచాయతీ ఎర్రబాలెం నుండి భీమార్పాడు మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికల్లో టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎంఎల్ఎ అభ్యర్థి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బైక్ ర్యాలీకి వచ్చిన ఆయనకు ఆ పార్టీ శ్రేణులు అడుగడుగునా స్వాగత కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంటా లక్ష్మీనరసింహులు, కుంకుమ మోహన్ రావు, దామా శివ, బాబుగంట చిన్న, వెంకటేశ్వర్లు, కొమ్మి ప్రభాకర్, ఓరుగంటి సుమన్, బొల్లినేని వెంకటరమణయ్య, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ముగిసిన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. మైకులు మూగబోయాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల ప్రచారాన్ని, బహిరంగ సభలను నిర్వహించకూడదు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దృష్ట్యా మే 11నుండి 14వ తేదీ సాయంత్రం 6గంటలు వరకు మండల వ్యాప్తంగా 144సెక్షన్ అమలులో ఉంటుందని తహశీల్దార్ సీతారత్నం తెలిపారు.

వైసిపి నేత కృష్ణారెడ్డి మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ వైసిపి నాయకులు కొండ శ్రీకాంత్ రెడ్డి తండ్రి వైసిపి సీనియర్ నాయకులు కొండ కృష్ణారెడ్డి (91) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కొండ కృష్ణారెడ్డి మృతి వారి కుటుంబ సభ్యులకు పార్టీకి తీరని లోటని, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తులు కొండా కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



మాట్లాడుతున్న సిఐ రవినాయక్

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

ప్రజాశక్తి-సంగం

అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని సిఐ రవి నాయక్ తెలియజేశారు. ఈ మేరకు సంగం సర్కిల్ కార్యాలయంలో సీఐ రవి నాయక్ మీడియాతో మాట్లాడారు. సర్కిల్ పరిధిలోనీ అన్నీ పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందనీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎవరూ గుంపులు గుంపులుగా తిరగకూడాదని సూచించారు. 144 సెక్షన్‌ను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదనీ.. ఓటర్లు ఎవరూ ఫోన్లు తీసుకురాకూడదనీ సూచించారు. ఓటర్లు పోలింగ్ సిబ్బందికి, పోలీస్‌లకు సహకరించాలని కోరారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండని తెలిపారు.

ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ ప్రమాదకరమైన చట్టం


ప్రజాశక్తి-ఉదయగిరి

ఏ రాష్ట్రంలో లేని అతి ప్రమాదకరమైన చట్టాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై మోపిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ విమర్శించారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఓటు అనే ఆయుధంతో ఆంధ్రరాష్ట్ర ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. 13వ తేదీ జరిగే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ప్రవేశపెట్టి ప్రజల భూములను అక్రమంగా తీసుకోవాలని ప్రజలపై ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. ఇది ఎంత ప్రమాదకరమైందో ఓ న్యాయవాదిగా తెలుపుతున్నా నన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తానని, అలాగే 50 సంవత్సరాలు నిండిన బిసి ఎస్‌సి ఎస్‌టి మైనార్టీలకు రూ.4వేల పెన్షన్ మంజూరు చేస్తాన్నారు. వైసిపి అభ్యర్థి ఓటర్లను ఓటమి భయంతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. బయన్న మాట్లాడుతూ అధికారం అడ్డంపెట్టుకొని ఇష్టం వచ్చినట్టు గ్రామాలలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే ఎవరూ



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

చూస్తూ ఉండబోరని మీ బెదిరిగులకు భయపడే వారు ఎవరు ఈ ప్రాంతంలో ఎవరూ లేరని ఈ విషయం గుర్తించుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. అనంతరం టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందించారని, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన ప్రాంతానికి 130 మినరల్ వాటర్ ప్లాంట్లను మంజూరు చేశారని కావున పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్నయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ పాలనను ఆదరించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, పార్లమెంటు వైసిపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ 1వ వార్డు (ముస్తాపురం)లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి వైసిపి ప్రభుత్వాన్ని ఆదరిస్తే రాష్ట్రంలో మరింత అభివృద్ధి చెందుతుందని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించారు. జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, వైస్ చైర్మన్ కోడూరు శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ మొలబంటి రాజశేఖర్, భాస్కర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, నాగరాజు, 1వ వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వింజం శ్రీకాంత్

స్వతంత్ర అభ్యర్థి వింజం శ్రీకాంత్ ప్రచారం

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలో ఉదయగిరి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి వింజం శ్రీకాంత్ విస్తృత ప్రచారం నిర్వహించారు. కలిగిరమ్మ గుడిసెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రసంగంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని తాను గత 5 సంవత్సరాల నుండి నియోజక వర్గంలో తిరుగుతూ కొన్ని సమస్యలు తెలుసుకున్నామన్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ తాగునీరు సమస్య అలాగే ఉందని తాము పర్యటించిన గ్రామాలలో తమ దృష్టికి తీసుకువచ్చార తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా మార్పు రాలేదన్నారు. ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి తాను నియోజకవర్గ ప్రజలకు సహాయ సహకారాలు చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో గుర్తు కొబ్బరి చెట్టు ఈవిఎంలో వరుస సంఖ్య 15 నెంబర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నానన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం



ఆత్మకూరు ప్రచారంలో మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రానున్న ఎన్నికల కోసం ఎన్నికల ప్రచారం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల ప్రచారం ముగిసిందని, ప్రజలందరూ వైసిపి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదరించి గెలిపించండి ఆత్మకూరును మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని నెల్లూరుపాలెం నుండి బైక్‌ర్యాలీ ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీకి అధిక సంఖ్యలో యువత పాల్గొని ఎటు చూసినా జన సంద్రోహంగా కనిపించింది. బాణసంచా పేల్చి యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. నెల్లూరుపాలెం నుండి బయల్దేరిన ర్యాలీ ఆర్‌టిసి బస్టాండ్, సోమశిల రోడ్డు సెంటర్, బిఎస్‌ఆర్ సెంటర్, హిల్‌రోడ్, మీదుగా సత్రం సెంటర్ మెయిన్ బజార్ ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీతో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి బస్టాండ్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ పెద్దఎత్తున ఏర్పాటు చేసిన గజమాలను క్రేన్ ద్వారా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి గజమాలను వేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా వైసిపిని ఆదరించి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి అను తనను ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆయన ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సిఎం చేసుకునే విధంగా ప్రజలందరూ ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, తారక్‌నాథ్ రెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య, అల్లారెడ్డి ఆనందరెడ్డి, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని తరుణవాయి గ్రామంలో వైసిపి నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ కాట్లూరు శేషారెడ్డి, ప్రవీణ రెడ్డి, తిరుపతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఎంఎల్‌ఎగా విక్రమ్ రెడ్డి, ఎంపిగా విజయసాయి రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ వైసిపి అభ్యర్థులను ఆదరించి మరలా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా విద్య, వైద్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో పేదలకు చేసిందేమీ లేదన్నారు. ప్రతీ పేదవాడు అభివృద్ధి చెందాలంటే అది వైసిపి ప్రభుత్వంలోనే అని అన్నారు. కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి తుంగా ఇందుధర్ రెడ్డి, బాల నాయుడు, కోటా రెడ్డి, డేగా కిష్టయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని అప్పసముద్రం గ్రామ ఎస్‌సి కాలనీకి చెందిన 50 కుటుంబాలు ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మూలే వినయ్ రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండవాలు కప్పి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి వైసిపి అండగా ఉంటుందని పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని వారికి భరోసా కల్పించారు. 13న జరిగే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేసి ఎంఎల్ఎ ఎంపి అభ్యర్థి విజయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ప్రతిఒక్కరూ ఆ దిశగా అహర్నిశలు కష్టపడి ఉదయగిరి




కోటపై వైసిపి జెండాను ఎగరవెయ్యాలన్నారు. అనంతరం వెంగళరావు నగర్‌లోని మొదటి సంవత్సరం ఓట్లను వినియోగించుకుంటున్న యువత ఎంపిపి మూలే పద్మజ వినయ్‌రెడ్డితో కలిసి మళ్లీ ముఖ్యమంత్రిని వైఎస్ జగన్మోహన్ రెడ్డినే గెలుపునకు మొదటి ఓటు ఉపయోగించుకుంటామని జగన్ రావాలి బాబు ఇంటికి పోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు గోగుల వెంగల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున జనసేన, బిజెపి, టిడిపి కూటమి అభ్యర్థులైన ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వీడియోతో మాట్లాడుతూ ఎన్నికల సమయం రెండు రోజులు మాత్రమే ఉందని ఈ రెండు రోజుల కూడా జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి విషయంలో ఒక క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ పోటీ చేసేది కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గుర్తు సైకిల్ గుర్తు కానీ జనసేన పార్టీ గుర్తు ఇక్కడ మన పార్టీ అభ్యర్థి పోటీ చేయని కారణంగా గ్లాస్ సింబల్‌గా రామనారాయణరెడ్డి అనే వేరే వ్యక్తి గ్లాస్ గుర్తు వచ్చిందన్నారు. జన సైనికులకు జనసేన పార్టీ నాయకులకు ఖచ్చితంగా తెలియాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఆదివారం 12 మే 2024



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి.:కావలి ఉమ్మడి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి, ఎంపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి రెండవనెంబర్ సైకిల్ గుర్తుపై మీ అమూల్య మైన మీపవిత్ర మైనఓట్లువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వార్డ్ ప్రజలకు కరపత్రాలు పంచుతూ అభ్యర్థించారు.టీడీపీ నాయకులు గాదం శెట్టి వేణు గోపాల్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

కావలిని కాపాడుకుందాం

ప్రజాశక్తి-కావలి:ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డిని గెలిపించు కొని కావలిని కాపాడు కుందామని పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిడిడి దివాకర్ పిలుపు నిచ్చారు. శనివారం కావలి నియోజక వర్గం లోని క్రిస్టియన్ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్డిఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి పాల్గొన్నా రు. ఎమ్మెల్యేగా క్రిష్ణారెడ్డి గెలవాలని చర్చి ఫాస్టర్లుప్రార్థనలు నిర్వహించారు.



కరపత్రాలు పంచుతున్న వైసిపి నాయకులు

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయా న్ని అందించాలని ఎంపీపీ ఉప్పల స్వర్ణలత విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె తన సొంత గ్రామం మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంతపురం గ్రామంలో తన భర్త వైసీపీ మండల కన్వీనర్ శంకర య్య గౌడ్ తో కలిసి ఎ న్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవ ర్గంలో చేసిన అభివృద్ధి గురించి గ్రా మస్తులకు వివరించారు.



భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

కావలిలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి:పట్టణంలోని తుపాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాల యంలో ఆ సంస్థ సంరక్షణ లోని పేద పిల్లలకు కావలి పట్టణం నివా సులు, పాత్రికేయులు కందికట్టు. నారా యణ, వారి అమ్మగారైన కీ.శే. కంది కట్టు. హైమావతమ్మ జ్ఞాపకార్థంగా శనివారం ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కందికట్టు. నారాయణ గత నాలుగు సంవత్సరాలుగా వారి అమ్మ పేరుపై సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేయడం జరుగు తోందని తెలిపారు. దానిలో భాగంగానే ఈ రోజు కూడా వారి అమ్మ పేరుపై తమ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాత కందికట్టు. నారాయణకి ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. వారి అమ్మ కీ.శే. కందికట్టు. హైమా వతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

ప్రజాశక్తి-కోవూరు

వేమిరెడ్డి దంపతులకు కోవూరు ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారు. ఎక్కడికి వెళ్లినా వేలాదిగా తర లొచ్చి తమ మద్దతు తెలియ జేస్తున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించు కుంటామని స్పష్టం చేస్తున్నారు. శనివారం నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డిఎ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు పట్టణంలోని రుక్మిణి కళ్యాణమండపం నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు. రోడ్ షోలో భారీ సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన డంతో కోవూరు పట్టణం కిక్కిరిసిపో యింది. రోడ్‌షోలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటే శ్వర్లురెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కోవూరు ప్రజల ఆదరణ, ఆప్యాయతల మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైజాగ్‌లో దోచుకున్నది చాలక ఇప్పుడు విజయ సాయిరెడ్డి నెల్లూరుకు వచ్చారన్నారు. నెల్లూరును దోచుకునేందుకు వచ్చిన విజయ సాయిరెడ్డికి నెల్లూరు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మమ్మల్ని కోటీశ్వరులు అంటున్న విజయసాయిరెడ్డి.. వైజాగ్లో ఏకంగా ఓ ప్రయివేట్ యూనివర్సిటీ కడుతున్నాడని, మాది ధర్మ సంపాదనైతే, అతనిది అధర్మ సంపాదన్నారు. మే 14 తరువాత ఆయన ఎవరికీ దొరకడని, ఇక్కడి నుంచి వెళ్లిపోతాడన్నారు. రాను న్నది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమని చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్ అంబా సిడర్ అన్నారు. వేమిరెడ్డి దంప తులు. కేంద్రంలో ఎన్డీఏ రాష్టంలో చంద్రబాబు నాయుడు అధికారంలో కొస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. కోవూరు సుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి కార్మికులకు జీతాల బకాయిలు ఇప్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డిని, నెల్లూరు ఎంపిగా తనను గెలిపించాలని వేమిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నాయకులు నాకేంటి అన్న ధోరణిని వీడితే ఏళ్ల తరబడి మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడం పెద్ద సమస్య కాదన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గత 45 రోజుల నుంచి కోవూరు నియోజక వర్గంలోని దాదాపు 85 గ్రామాలు తిరిగానని జీవితంలో తొలి సారిగా పల్లె ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించి పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గంలో పాడి పంటలు సుభిక్షంగా ఉండేలా వ్యవసాయ హబ్ గా మారుస్తామన్నారు. మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించండి. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్ధానం నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. తనను కోవూరు ఎమ్మెల్యేగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.




ప్రచారంలో మాట్లాడుతున్న టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి-నెల్లూరు

. పేదల ప్రతినిధి కావాలో, పెత్తందార్ల ప్రతినిధి కావాలో ప్రజలు నిర్ణయించు కోవాలని నెల్లూరు వైఎస్సార్సీపీ లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు శనివారం పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డితో కలిసి డైకాన్ రోడ్డులో కీర్తిశేషులు మేకపాటి గౌతం రెడ్డి విగ్రహం వద్ద నుంచి రోడ్ షోలో పాల్గొన్నారు. డైకాస్ రోడ్డులో ప్రజలను ద్దేశించి విజయ సాయిరెడ్డి మాట్లా డుతూ... పేదల కోసం ఆహర్నిశలూ పనిచేసి, పేదరికం నిర్మూలనకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పేద, బడుగు, బలహీన వర్గాలు అండగా నిలవాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రతినిధులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా విజయ సాయి రెడ్డి అను తనను మీ ముందుకు వచ్చి అభ్యర్థి న్నా న్నామన్నారు. ఎన్నికల్లో ప్రజలంతా ఓటుతో మాకు ఆశీర్వదించి గెలిపించి, మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించాన్నారు. మంచి లక్షణాలు కల్గిన జగన్మోహన్ రెడ్డి ఆయన ప్రతినిధులు కావాలో, అవలక్షణాలు కల్గిన చంద్రబాబు, ఆయన ప్రతినిధులు కావాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా అనేక భూకబ్జాలు, రౌడీయిజం, అధికారులకు బెదిరిండం చేశాడన్నారు.ఈ ఎన్నికల్లో అతనికి తగిన బుద్ధి చెప్పండని ప్రజలకు పిలుపునిచ్చారు.ఎన్నికల తరువాత కోటంరెడ్డి చేసిన అన్యాయాలు, అక్రమాలు వెలికితీసి ఆయనపై చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన రౌడీయిజాన్ని తన ఇంటికే పరిమితం చేసుకోవాలని, బయట చూపిస్తే సహించేది లేదని సవాల్ విసిరారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ ముగ్గురూ జాగ్రత్తగా ఉండాలని, మీరు చేసిన అరాచకాలకు రాబోయే ప్రభుత్వంలో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, మా సమస్యలుగా భావించి సేవచేస్తామన్నారు.



ప్రచారం చేస్తున్న విజయసాయిరెడ్డి

ఏరులై పారుతున్న మద్యం..

నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి-కావలి

మద్యం ఏరులైపారుతుంది!.యానాదుల కాలనీలకు రక్షణ కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శనివారం కావలి డివిజన్ రిటర్నింగ్ అధికారి శీనానాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భం గా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ రెండురోజుల్లో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా గ్రామాలలో అన్ని పార్టీల నాయకులు గ్రామాల్లో దళిత గిరజన కాలనీలలో బస్తాలలో క్వార్టర్ సైజ్ ప్లాస్టిక్ బాటిళ్లలో విపరీతంగా మద్యం ప్రవహిస్తుం దని తెలిపారు. గతంలో ఇటువంటి మద్యం సేవించి కావలి డివిజన్‌లో ఆరుగురు వరకు మృతిచెందిన విషయం తెలిసిందే. కాలనీల్లో రాజకీయ నాయకులు రాత్రిళ్లు విపరీతంగా పంచుతున్నారని తెలిపారు. ఎక్సైజ్‌శాఖ వారు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటు న్నారని తెలిపారు. ఎక్సైజ్ శాఖ నిద్రావస్థలో ఉందన్నారు. ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఏ పార్టీ వారు ఇచ్చినా ఆ మందు తాగి చనిపోయినా వారిపై కేసు నమోదు చేయాలన్నారు. ఎక్సైజ్‌శాఖ వారిపై చర్య తీసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలుపోతున్నా పట్టించు కోవడం లేదన్నారు. మద్యం ఉచితంగా వస్తుందని తాగని వారు కూడా తాగుతున్నారన్నారు. ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, జెడ్డా వాసు, సుబ్బారావు, అనేకమంది పాల్గొ న్నారు. స్వేచ్ఛయుతంగా ఓట్లు వేసేం దుకు యానాదులకు రక్షణ కల్పిస్తామని రిట్నరింగ్ అధికారి శీనానాయక్ తెలియజేశారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



ప్రచారంలో రూరల్ ఎంఎల్ఎ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి

నిరంతరం ప్రజల్లో ఉంటా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా.. నిత్యం ప్రజల మధ్యనే మా కుటుంబం మొత్తం జీవిస్తున్నాం.. ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి మీ వెంటే నడిచా.. ఎప్పటికీ మీలో ఒక్కడిగా నిలిచా.. ప్రజల మెచ్చిన నేతగా ఎదిగా.. మరోసారి ఆశీర్వదిస్తే మరింత సేవ చేసి చూపిస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.41వ డివిజన్ అరుంధతీయపాలెం లో శనివారం ఆయన ప్రతి ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవితాలలో వెలుగు నింపేందుకు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయడంతో పాటు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. సూపర్ సెక్స్ పథకాల వల్ల ప్రత్యేకించి మహిళలకు ఎంతో మేలు జరగనుందన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రాజధానిని సుందరంగా నిర్మించేందుకు పోలవరాన్ని పూర్తి చేసేందుకు నారా చంద్రబాబు నాయుడు కట్టుబడిఉన్నారన్నారు.13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని ప్రజలను కోరారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విజయసాయిరెడ్డి

వైసిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రజలందరి సంక్షేమం, శ్రేయస్సు కోసం పరితపించిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని, వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ప్రజలు ఓటుతో ఆశీర్వదించాలని కాంక్షిస్తూ శనివారం నెల్లూరు నగరంలో ర్యాలీ నిర్వహించారు. నవాబు పేట నుంచి ఆత్మకూరు బస్ స్టాండ్, కనక మహల్, పెద్ద బజార్, విఆర్‌సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, రామమూర్తి నగర్ వరకు నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, సిటి ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పార్టీ నాయకుడు ఆనం జయకుమార్ రెడ్డి నేతత్వంలో బైక్ ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి సరికొత్త జోష్ నింపారు. స్వయంగా విజయసాయిరెడ్డి బైక్ నడిపి ర్యాలీని ఉత్తేజపరిచారు. ఈ ర్యాలీకి నగరంలో అడుగడుగునా ఘన స్వాగతం లభించింది..

పోలింగ్ శాతం పెంచాలి

ప్రజాశక్తి-కావలి.:2024 సార్వత్రిక ఎన్నికల చివరిదశలో మన రాష్ట్రంలో పోలింగ్ మే 13వ తేదీ జరగనున్నదని వయోజను లందరూ ఓటేసి, పోలింగ్ శాతం పెంచాలని సామాజిక మహిళా కార్యకర్త చాకలకొండ శారద పిలుపు నిచ్చారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కుల మతా లకు , రాజకీయ పార్టీలుఇవ్వ జూపే తాయిలాలకు, డబ్బు, మద్యంలకు ప్రలోభపడకుండా ., వయోజన లందరూ తరలొచ్చి, రహస్య ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. తమకు విశ్వాసం ఉన్న పార్టీఅభ్యర్థులకు చిత్తశుద్ధి తో ఓటేయడానికి పోలింగ్ సెంటర్‌లకు స్వచ్ఛం దంగా తరలి వెళ్లి , ప్రజాస్వామ్య ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రసాదించిన వయోజన ఓటుహక్కును సద్వినియోగం చేసుకుని పోలింగ్ శాతాన్ని అత్యధికంగా పెంచాలని కోరారు."ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను నిర్మించుకునేది ప్రజలే !" అని గ్రహించి ఓటును సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఓటు మనహక్కేగాదు, బాధ్యత కూడా అన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి
కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ సమస్యలకు సంబంధించి ఏ సమస్య వచ్చిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 24 గంటల పాటు అందుబాటులో సేవలు అందుతాయని ఆ శాఖ ఎస్ఇ వి.విజయన్ పేర్కొన్నారు. శనివారం విద్యుత్ భవన్‌లో ఆయన తన ఛాంబర్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామనానరు. నెల్లూరు సిటీ: 9440817470, నెల్లూరు రూరల్: 891 998 7020, కావలి: 7901056437, ఆత్మకూరు: 994881 7160, కోవూరు: 9705200708, సర్వేపల్లి: 8919987020, ఉదయగిరి: 8341726756, 9494 755635 గూడూరు: 7901036852, సూళ్లూరుపేట: 8500633722, వెంకటగిరి: 8330941751 ఫోన్‌నెంబర్లకు సమాచారం ఇస్తే పరిష్కారం లభిస్తుందన్నారు.

వైసిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - నెల్లూరు : ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో వైసిపి నాయకులు నగరంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని నవాబుపేట సెంటర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్, సంతపేట నాలుగు కాళ్ళ మం డపం, చిన్న బజారు, వి.ఆర్.సి., గాంధీ బొమ్మ సెంటర్, రామమూర్తి నగర్ వరకు వైసిపి కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైసిపి నగర నియోజకవర్గ అభ్యర్థి ఎం.డి ఖలీల్ అహ్మద్,పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డి, ఎంఎల్‌సి పి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



కూటమికి బిసి సంఘాలు మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్‌డిఎ కూటమికి బిసి సంఘాలన్నీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని, బిసి సంఘం రాష్ట్ర నాయకుడు బట్టూరు సంపత్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన నగరంలోని ప్రముఖ హోటల్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాటా డుతూ జిల్లాలోని బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనార్టీలు టిడిపి తోపాటు మిత్రపక్షాలకు అండగా నిల వాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి కులాల పేరుతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సఖ్యతగా ఉన్న వారి మధ్య బేధాలు సృష్టించారన్నారు.

బిజెపివి కల్లబొల్లి మాటలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి. రమాదేవి



మాట్లాడుతున్న డి రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల ప్రచార సభల్లో తాము అధికారంలోకి వస్తే దేశానికి అచ్చాదిన ఆయేగా అంటూ కల్లబొల్లిమాటలు చెప్పిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి .రమాదేవి పేర్కొన్నారు. శనివారం సార్వత్రిక ఎన్నికల్లో నగర నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ను , ఎంపిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొప్పుల రాజును గెలిపించాలని కోరుతూ39,40,42,43 సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ 39 డివిజన్ ఇరగాలమ్మ గేట్ సెంటర్ నుంచి ప్రారంభమై అలంకారి సెంటర్, సి. ఏ.ఎం స్కూలు, పెద్ద బజార్ ,సాది మంజిల్, కోటమిట్ట మసీద్ సెంటర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకార సెంటర్, పెద్ద బజార్ ,కోట మెట్ట సెంటర్లలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి మాట్లాడారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అదాని, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల ఆస్తులు వేల కోట్ల రూపాయలకు పెరిగాయన్నారు. జనం ప్రాణాలను ఫలంగా పెట్టి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎలోక్ట్రారోల్ బాండ్ల పేరుతో చిరునామాలు లేనటువంటి కంపెనీల పేరుతో వేల కోట్లు వసూళ్లుకు పాల్పడిందని విమర్శించారు. . రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసిపి విడతల వారీ మద్యపాన నిషేదం చేస్తామని హామీ ఇచ్చి నేడు చేసిన హామీని విస్మరించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్‌కె రెహానా బేగం ,కొండ ప్రసాద్, ఎస్.కె హుమాయున్ హాసజరయ్యారు. మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు , మూడుసార్లు బస్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. సిపిఎం సిటీ అసెంబ్లీ అభ్యర్థి మూలం రమేష్ ను , ఎంపిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కోటమిట్ట సిపిఎం శాఖకార్యదర్శి ఎస్‌కె ఫయాజ్, శాఖ సభ్యులు, ఎస్ కే ఇస్మాయిల్, ఎస్ డి ఇస్మాయిల్,ఎస్ కే బాషా, మొహిద్దిన్, ఎన్. మాలకొండయ్య, ఎస్‌కె ఖలీల్. ఎస్‌కె .శంషాద్ బి నాగేశ్వరావు, డి సంపత్ కుమార్ ,ఎం సుధాకర్ ఈఎస్ , బాబు, శాఖా కార్యదర్శులు వై .ఈశ్వరయ్య, వెంకీ, సిహెచ్ .హజరత్తయ్య, ఎస్కే రహీం, పి. శ్రీనివాసులు రెడ్డి, ఎస్.కె ఖయ్యూం, కే కష్ణమూర్తి, ఎస్.కె అహ్మద్, ఎస్.కె గౌస్ పీర్, పి .ఈశ్వర్ రెడ్డి, ఎస్‌కె. ఇర్ఫాన్,ఆవాజ్ రూరల్ అధ్యక్షులు ఎస్కే నజీర్ అహ్మద్ సిఐటియు, ఐద్వా, ఆటో, ఆవాజ్, డివైఎఫ్ఐ, ఐద్వా, రిక్షా, గ్యాస్ రంగాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు అభివృద్ధికి కృషి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ అభివద్ధికి తాను కృషిచేస్తానని వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లా డారు. నియోజ కవర్గంలోని అనేక కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సమా వేశంలో వాటి వివరాలను ఆయన వెల్లడించారు. కందుకూరు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిం చడానికి కషి చేస్తానన్నారుతాను ఎక్కడికి వెళ్లినా ప్రజలు మంచి ఆదరణ తన పట్ల చూపించారని తెలిపారు. కందుకూరు పట్టణం ప్రశాంతంగా ఉండాలంటే తనను గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు షేక్ రఫీ, తోకల కొండయ్య, డి సి హెచ్ మాలకొండయ్య, బూర్సు మాలకొండయ్య పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో కందుకూరు అభివృద్ధికి కృషి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ అభివద్ధిపై పక్కా ప్రణాళిక తన దగ్గర ఉన్నాయని.. ప్రజలు తనను ఆశీర్వదించి ఒక అవకాశం ఇస్తే, అందరికీ మంచి జరిగేలా పాలన అందిస్తానని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కొండముడుసుపాలెం, మున్సిపాలిటీ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొండముడుసుపాలెంలో పెద్ద ఎత్తున నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రంలో వైసిపి పాలన ఎలా ఉందో మీ అందరికీ తెలుసన్నారు. అమరావతిని నాశనం చేసి, అభివద్ధిని పూర్తిగా పక్కన పెట్టి, యువతను పెడదోవ పట్టించి... రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేశారని జగన్మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివి వెంకటేశ్వర్లు, దివి బ్రాహ్మయ్య, దివి కోటేశ్వరరావు, దివి వసంతరావు, దివి రవి, మందలపు మాలకొండయ్య, మందలపు మహేష్, మందలపు రమేష్, మందలపు హరిబాబు, గల్లా మురళి, కాకుమాని బసవేశ్వరరావు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. లో మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి ఉన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఇంటూరి, శివరాం

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం

ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి తరపున ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని నాగేశ్వరరావు సతీమణి సౌజన్య అభ్యర్థించారు. లింగసముద్రం మండ లంలోని మొగిలిచర్ల, యర్రారెడ్డి పాలెం, వెంగళాపురం గ్రామాల్లో శనివారం ఆమె ప్రచారం చేశారు. ముం దుగా నాగర్పమ్మ తల్లి, రామాల యంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు.సౌజన్య మాట్లాడుతూ రాష్ట్రం పారిశ్రామికంగా అభివద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. చంద్రన్న పాలన వస్తేనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆమె తెలిపారు. మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు.మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మొగిలిచర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ చిన్నా,అంగులూరి చిన్న కొండయ్య, ప్రధాన కార్యదర్శి నవులూరి చెంచురాములు, మక్కెన రమేష్, పల్లపోతు నరసింహం, గంగాడి నరసింహం, మాజీ వైస్ ఎంపీపీ గోరంట్ల సింహాద్రి, ఎంపీటీసీ వెన్నపూస కష్ణారెడ్డి, జనసేన నాయకుడు పాలేటి నరేంద్ర, యర్రారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉట్లపల్లి మాధవ, రాజవరపు,ఉట్లపల్లి మాధవరావు, ఉట్లపల్లి మహేశ్వరరావు ఉన్నారు.



ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

హోరెత్తిన ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు శనివారంతో ముగిసింది. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి పలు రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలతో నగరం హోరెత్తింది. అధికార పార్టీ వైసిపి నాయకులు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. వారికి ధీటుగా నగర అసెంబ్లీ స్థానాని పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌కు మద్దతుగా ఇరుగాళమ్మ సెంటర్ నుంచి అలంకారి సెంటర్, సి.ఎ.ఎం స్కూలు, పెద్ద బజార్ ,సాది మంజిల్, కోటమిట్ట మసీద్ సెంటర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం కాంగ్రెస్, సిపిఎం పార్టీలు సంయుక్తంగా ఎబిఎం కాంపౌండ్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహిం చారు. నేతల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంటే కార్యకర్తలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైసిపి, టిడిపి అభ్యర్థులకు సంబంధి ంచిన మద్దతు దారులు ఓటర్లను ప్రసన్నం చేసుకొనే పనిలో నిమగ్నమయ్యారు. ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు ఉన్న వారికి రెండు వేల నుంచి 5 వేల వరకు నగదు పంపిణీ చేశారు. పొదపు గ్రూపులకు చెందిన మహిళలకు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి మద్దతు దారులు చీరలు పంపిణీ చేశారు. నగరంలో నగదు, మద్యం, చీరలు ఇలా రకరకాలుగా పంపిణీ చేస్తున్నప్పటికీ నిఘా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. సోమవారం ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆదివారం రాత్రిలోగా వీలైనంత వరకు ఓట్లకు నగదు పంపిణీ చేసేందుకు నాయకులు పూర్తి స్థాయిలో వ్యూహరచనలు చేయడంలో నిమగ్నమైపోయి ఉన్నారు. ఇదిలా ఉంటే కుల సంఘాలకు చెందిన నాయకులు సైతం విలేకర్ల సమావేశాలు ఏర్పాటు చేసి తాము సూచించిన పార్టీలకు తమ వర్గానికి చెందిన వారు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

వీక్షణం

ఓటర్లు ఆలోచించి ఓటేయండి

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె.రాజు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైనదని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కె.రాజు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన నగరంలో మీడియాతో మాట్లాడారు. తాను ఒక ఐఎఎస్ అధికారిగా పనిచేసి, ప్రస్తుతం పెన్షన్‌పై జీవిస్తునానని, నెల్లూరు జనరల్ స్థానం నుంచి దళితుడైన తనను నిలబెట్టడమే ధైర్యమన్నారు. వైసిపి అధికార బలంతో, టిడిపి అంగ బలంతో పోటీచేస్తుందని, తాను ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ విజయం సాధించడం దాదాపు ఖరారైందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖరారైందని, నెల్లూరు ప్రజలకు తాను చేతనైనంత చేస్తానన్నారు. నెల్లూరు ప్రజలు తనపై చూపిన అభిమానం వరువలేనన్నారు. తన కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే మరింత బాధ్యతగా పనిచేస్తానని కోరారు.



– మీడియాతో మాట్లాడుతోన్న కె. రాజు